## :: “శ్రీమద్రామాయణం – **బా ల కా ం డ** – సకలసంపత్ప్రదం” ::

:: రచన :  శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యుల సంకీర్తన – 12.12.2022 ::

:: గానం : శ్రీ వాసా వరప్రసాద్, శ్రీ అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు ::

**01.** పల్లవి :  రాముఁడు రాఘవుఁడు రవికులుఁ డితఁడు । భూమిజకుఁ పతియైన పురుష నిధానము ॥
రాముఁడు రాఘవుఁడు రవికులుఁ డితఁడు । భూమిజకుఁ పతియైన పురుష నిధానము ॥
॥ రాముఁడు ॥

**02.** చరణం :అరయఁ పుత్రకామేష్టి యందుఁ పరమాన్నమున । పరగ జనించిన పర బ్రహ్మము ।
సురల రక్షింపఁగ అసురుల శిక్షింపఁగ । తిరమై ఉదయించిన దివ్య తేజము ॥
॥ రాముఁడు ॥

**03.** చరణం :చింతించే యోగీంద్రులఁ చిత్త సరోజములలో । సంతతము నిలిచిన సాకారము ।
వింతలుగా మఁనులెల్ల వెదకి కనేయట్టి । కాంతులఁ జెన్నుమీరిన కైవల్య పదము ॥
॥ రాముఁడు ॥

**04.** చరణం :వేద వేదాంతములందు విజ్ఞాన శాస్త్రములందు । పాదుకొనఁ పలికేటి పరమార్థము ।
పోదితో శ్రీ వేంకటాద్రిఁ పొంచి విజయనగరాన । ఆదికి అనాదియైన అర్చావతారము ॥
॥ రాముఁడు ॥

\-     -     -


:: “శ్రీమద్రామాయణం – **బా ల కా ం డ** – సకలసంపత్ప్రదం” ::

:: రచన :  శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యుల సంకీర్తన – 12.12.2022 ::

:: గానం : శ్రీ వాసా వరప్రసాద్, శ్రీ అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు ::

**01.** పల్లవి :  రాముఁడు రాఘవుఁడు రవికులుఁ డితఁడు । భూమిజకుఁ పతియైన పురుష నిధానము ॥
రాముఁడు రాఘవుఁడు రవికులుఁ డితఁడు । భూమిజకుఁ పతియైన పురుష నిధానము ॥
॥ రాముఁడు ॥

**02.** చరణం :అరయఁ పుత్రకామేష్టి యందుఁ పరమాన్నమున । పరగ జనించిన పర బ్రహ్మము ।
సురల రక్షింపఁగ అసురుల శిక్షింపఁగ । తిరమై ఉదయించిన దివ్య తేజము ॥
॥ రాముఁడు ॥

**03.** చరణం :చింతించే యోగీంద్రులఁ చిత్త సరోజములలో । సంతతము నిలిచిన సాకారము ।
వింతలుగా మఁనులెల్ల వెదకి కనేయట్టి । కాంతులఁ జెన్నుమీరిన కైవల్య పదము ॥
॥ రాముఁడు ॥

**04.** చరణం :వేద వేదాంతములందు విజ్ఞాన శాస్త్రములందు । పాదుకొనఁ పలికేటి పరమార్థము ।
పోదితో శ్రీ వేంకటాద్రిఁ పొంచి విజయనగరాన । ఆదికి అనాదియైన అర్చావతారము ॥
॥ రాముఁడు ॥

\-     -     -